## క్లుప్తంగా

### విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న బత్తల వెంకటరమణ

కదిరి అర్బన్: మండల పరిధిలోని బూరుగుపల్లిలో జరిగే దేవరింఢ్ల పుణ్యదాన కార్యక్రమానికి సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్ రూ. 25 వేల విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. తన తండ్రి, కుమ్మరవాండ్లపల్లి మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ చేతుల మీదుగా నగదు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు కేఎస్ బాహుద్దీన్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు లింగాల లోకేశ్వరరెడ్డి, బీసీ నాయకులు సంపంగి గోవర్ధన్, రవీంద్రారెడ్డి, ఆంజనేయులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

### బాధ్యతల స్వీకరణ



ఎంపీడీఓ యాదవేంద్రను సత్కరించిన దృశ్యం

గాండ్లపెంట: ఎంపీడీఓగా సోమవారం ఎస్.యాదవేంద్ర బాధ్యతలు చేపట్టారు. అనంతపురం జిల్లా బెళుగుప్ప నుంచి ఆయన గాండ్లపెంటకు వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, వైఎస్సార్సీపీ నాయకులు ఎంపీడీఓకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఎంపీపీ తాతం జగన్‌మోహన్, వైఎస్సార్ సీపీ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి దుశ్శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, సచివాలయ కన్వీనర్ ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

**సర్వేయర్‌గా ఈశ్వర్ ప్రసన్న కుమార్..**



ఓడీ చెరువు: మండల సర్వేయర్‌గా ఈశ్వర్ ప్రసన్న కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తానన్నారు.

**డిప్యూటీ తహసీల్దార్‌గా క్రాంతికుమార్..**



నల్లచెరువు: మండల డిప్యూటీ తహసీల్దార్‌గా క్రాంతి కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

### రాగి సాగు పెంచుదాం



మాట్లాడుతున్న ఏడీఏ విద్యావతి

ధర్మవరం రూరల్: అధిక పౌష్టిక విలువలు కలిగిన రాగి పంట సాగు విస్తీర్ణాన్ని పెంచుదామని వ్యవసాయ ఉప సంచాలకులు (ఏడీఏ) విద్యావతి, సహాయ సంచాలకులు కృష్ణయ్య సూచించారు. సోమవారం పోతుకుంట రైతు భరోసా కేంద్రంలో రాగి సాగు విస్తీర్ణం పెంపుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరాన్ని చిరు ధాన్యాల సంవత్సరంగా గుర్తించారన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి నేరుగా పౌర సరఫరాల శాఖ సమన్వయంతో క్వింటాలుకు మద్దతు ధర రూ. 3,568తో కొనుగోలు చేస్తుందన్నారు. రాగి పంటకు పంటల బీమా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి ముస్తఫా, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### కుక్కల దాడిలో జింక మృతి



జింకకు వైద్య చికిత్స అందిస్తున్న ఏడీ శ్రీనివాసులు

తాడిమర్రి: కుక్కల దాడిలో జింక మృతి చెందిన ఘటన మండలంలోని బంగారంపేట గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు.. బంగారంపేట సమీపంలో సోమవారం ఉదయం ఓ జింక ప్రసవ వేదన పడుతుండగా, కుక్కలు దాడి చేశాయి. గ్రామానికి చెందిన శివయ్య వాటిని అదిలించి ఫారెస్టు బీట్ ఆఫీసర్ సూర్యనారాయణకు సమాచారం ఇచ్చాడు. వెంటనే ఆయన అక్కడికి చేరుకుని ఆటోలో జింకను తాడిమర్రి పశువుల ఆసుపత్రికి తీసుకెళ్లారు. పశువుల డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో బత్తలపల్లి పశువుల ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఏడీ శ్రీనివాసులు జింకను పరిశీలించి కడుపులో బిడ్డ మృతి చెందినట్లు గుర్తించారు. సర్జరీ చేసి బిడ్డను తీయడానికి ప్రయత్నిస్తుండగానే జింక మృతి చెందింది. జింక కళేబరాన్ని ఫారెస్టు ఆఫీసర్ సూర్యనారాయణ అడవిలోకి తీసుకెళ్లి దహనం చేశారు.

# పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



కిట్లు అందిస్తున్న ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి



విద్యార్థినికి కిట్టు అందజేస్తున్న కొత్తచెరువు ఎంపీపీ గాయత్రి

• ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

కదిరి అర్బన్: పేద విద్యార్థులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వేమన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'జగనన్న విద్యాకానుక' కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 43,10,165 మంది విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజునే జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాడు–నేడు పథకంతో ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేశారని చెప్పారు. ప్రతి విద్యార్థి కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**విద్యారంగానికి సీఎం జగన్ పెద్దపీట**

ధర్మవరం అర్బన్: విద్యారంగానికి సీఎం వైఎస్ జగన్ పెద్దపీట వేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. పట్టణంలోని బీఎస్ఆర్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు సోమవారం విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ కన్నా మెరుగైన విద్యను, వసతులను జగనన్న కల్పించారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఉమాపతి, రాంప్రసాద్, కౌన్సిలర్లు కేతా లోకేష్, నీలూరి వెంకటరాముడు, పాఠశాల కమిటీ చైర్మన్ బైముతక రమణ, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలోని 9వ వార్డు చిన్నూరు మున్సిపల్ పాఠశాలలో సోమవారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు.

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం మారాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

**కొత్తచెరువు మండలంలో..**

కొత్తచెరువు: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాకానుక కిట్ల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. తలమర్ల, కొత్తచెరువు, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపీపీ గాయత్రి, జెడ్పీటీసీ గంగాదేవి, సర్పంచ్‌లు రాధ, నరేంద్ర రెడ్డి, అలివేళమ్మ, హెచ్‌ఎం వాణిబాయి, నాయకులు మటన్ శంకర్ విద్యార్థులకు కిట్లను అందజేశారు.

**తనకల్లు మండలంలో..**

తనకల్లు: మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఎంఈఓ లలితమ్మ మాట్లాడుతూ 84 పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, యూనిఫామ్ అందజేశామన్నారు.

**అమడగూరులో..**

అమడగూరు: స్థానిక ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ జాన్‌రెడ్డెప్ప, ఇన్‌చార్జ్ తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ మునెప్ప, హెచ్‌ఎం చెన్నకేశవకుమార్, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, శివశంకర్ రెడ్డి (జెడ్పీటీసీ భర్త), తదితరులు పాల్గొన్నారు.

**ఓడీ చెరువు మండలంలో..**

ఓడీ చెరువు: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ఎంఈఓ ఖాదర్‌వలి భాష మాట్లాడుతూ దుస్తులు, బ్యాగులు, బెల్టులు, షూస్‌తో పాటు పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ జయచంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య**

ఎన్పీకుంట: ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం అడుగులు వేస్తోందని సర్పంచ్ ఆంజినమ్మ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను ఎంఈఓ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శిరీషారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విద్యారంగానికి పెద్దపీట**

తాడిమర్రి: ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ తాడిమర్రి ఈశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ అధ్యక్షతన జరిగిన జగనన్న విద్యాకానుక పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజేశ్వరి, మదన్ మోహన్ తదతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**'జగనన్న విద్యా కానుక' కిట్ల పంపిణీ**

నల్లచెరువు: దేవిరెడ్డిపల్లి వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌లో 430 మంది విద్యార్థులకు కిట్లను ఎంపీపీ రమణారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, ప్రిన్సిపాల్ రాణాప్రతాప్, నాయకులు కంచర్ల శంకర్ నాయుడు, పేరెంట్ కమిటీ చైర్మన్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

తలుపుల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుకను ఎంపీపీ రఫినాయక్ విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫయాజ్ అహమ్మద్ పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ అంజలీ, జెడ్పీటీసీ గోవింద రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 'జగనన్న విద్యా కానుక' కిట్లు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు డోలు రామచంద్రా రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, నాయకులు పవన్ కుమార్ రెడ్డి, ఎస్‌టీడీ శీన, హనుమంత రెడ్డి తదితరులున్నారు.

**జగనన్నతోనే బంగారు భవిష్యత్తు**

కనగానపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. దృశ్య కళల రాష్ట్ర డైరెక్టర్ ప్రభాకర్, ఎంఈఓ అరుణమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ విశ్వనాథ్, హెచ్‌ఎం లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగముని, అంకె రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రామగిరిలో..**

రామగిరి: మండల వ్యాప్తంగా జగనన్న విద్యాకానుక కిట్లను ఎంపీపీ కత్రెన్న, జెడ్పీటీసీ నాగార్జున, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ పంపిణీ చేశారు. రామగిరి, కుంటిమద్ది, పోలేపల్లి, గంతిమర్రి, పేరూరు, పెద్దకొండాపురం, ఎంసీపల్లి, నసనకోట, మాదాపురం పాఠశాలల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు.

కదిరి అర్బన్: పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను జెడ్పీటీసీ రాధాబాయ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, బంజారా సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు క్రిష్టానాయక్, స్కూల్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: ముదిగుబ్బలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రాయుడు, స్కూలు కమిటీ చైర్మన్ గంగాధర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: చిగిచెర్ల పాఠశాలలో నిర్వహించిన కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ ఓబిరెడ్డి హాజరయ్యారు. సర్పంచ్ బాబయ్య, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శ



బాధితున్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: పోతులనాగేపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు దూరెడ్డి హనుమంతరెడ్డి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ బెంగళూరులో ఆపరేషన్ చేయించుకొని వచ్చాడు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోమవారం గ్రామానికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. అండగా ఉంటామని, అధైర్య పడాల్సిన అవసరం లేదని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేల సాయం చేశారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని పోట్లమర్రిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తరికి రామకృష్ణ మృతదేహానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాళులర్పించారు. మృతదేహాన్ని సోమవారం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా అక్కడికి చేరుకుని ఎమ్మెల్యే నివాళులర్పించారు. తరికి రామకృష్ణ కుమారులు హరీష్ కుమార్, మనోహర్‌ను పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు.

### ఘనంగా వార్షికోత్సవం

అమడగూరు: మండలంలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో మూడో వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి ఆధ్వర్యంలో వృద్ధులందరికీ నూతన వస్త్రాలతో పాటు, విందు భోజనాలను ఏర్పాటు చేశారు. అనంతరం ఆశ్రమ నిర్వహణకు తోడ్పడుతున్న దాతలను దుశ్శాలువలతో సన్మానించారు.

### పాత కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

• డీఎస్పీ వాసుదేవన్



మాట్లాడుతున్న డీఎస్పీ వాసుదేవన్

ఓడీ చెరువు: పాతకేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని పుట్టపర్తి డీఎస్పీ వాసుదేవన్ అన్నారు. సోమవారం ఆయన ఓడీ చెరువు పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీసులు, మహిళా పోలీసులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు నుంచి మద్యం తరలించే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ గోపి, ఏఎస్ఐ కిషోర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు వెంకటరమణ, వెంకటేష్, పీసీలు తదితరులు పాల్గొన్నారు.

### పుట్టపర్తి కమిషనర్‌గా మధుసూదన్ రెడ్డి



ప్రశాంతి నిలయం: ధర్మవరం మున్సిపాలిటీలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న మధుసూదన్ రెడ్డికి పుట్టపర్తి మున్సిపాలిటీ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర మున్సిపల్ కమిషనర్, డైరెక్టర్ కోటేశ్వర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. పుట్టపర్తి మున్సిపాలిటీకి పూర్తిస్థాయి కమిషనర్‌ను నియమించే వరకు మధుసూదన్ రెడ్డి కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

### బాలలతో పనిచేయించడం నేరం

కదిరి టౌన్: బాలలతో పనిచేయించడం నేరమని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి పిల్లవాడు బడిలో ఉండాలన్నారు. ప్రమాదకరమైన ఫ్యాక్టరీల్లో పిల్లలు పనిచేయరాదన్నారు. పిల్లలను పనుల్లో ఉంచుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీడీపీఓ రాధిక, సూపర్‌వైజర్లు మమత, రామలక్ష్మి, మౌలాబీ, ప్రభావతి, అంగన్వాడీ కార్యకర్తలు మాబున్నీషా, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 13వ వార్డు యాదవవీధిలో సోమవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నిర్వహించారు. వార్డులోని ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కాలువలు శుభ్రం చేయలేదని పలువురు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. వీధిలైట్లు పడటంలేదని తెలిపారు. జగనన్న కాలనీల్లో ఇంటి పట్టాలు వచ్చాయని, ఇంకా బిల్లులు పడలేదని పలువురు పేర్కొన్నారు. హౌసింగ్ ఏఈని పిలిచి వెంటనే బిల్లులు పడేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. చెత్తాచెదారాన్ని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రహరీగోడ వద్ద వేస్తున్నారని, దీంతో దుర్వాసన వస్తోందని కాలనీవాసులు తెలపగా.. చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ శేషన్నను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. సచివాలయ ఉద్యోగులంతా తప్పనిసరిగా ప్రజలకు సేవ చేయాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదగా మాట్లాడుతూ, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ పథకాన్ని క్షేత్రస్థాయిలో అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, వార్డు కౌన్సిలర్ స్వర్ణలత, వార్డు ఇన్‌చార్జ్ తీర్థాల రమణ, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### థ్యాంక్యూ సీఎం సార్



ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంట్రాక్ట్ పారా మెడికల్ సిబ్బంది

ధర్మవరం అర్బన్: కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారా మెడికల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ధర్మవరం డివిజన్ కాంట్రాక్టు మెడికల్ హెల్త్ ఉద్యోగుల సంఘం నాయకులు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తమ కలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుపాల్, వెంకటేష్, విష్ణు, హర్ష, జానకిరామ్, సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయం పెంపునకు కృషి చేయాలి

• ఆర్టీసీ డిపో మేనేజర్ ఇనయతుల్లా



సిబ్బందికి నగదు పురస్కారాలు అందజేస్తున్న మేనేజర్ ఇనయతుల్లా

పుట్టపర్తి టౌన్: ఆర్టీసీ సంస్థకు ఆదాయం పెంపునకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని స్థానిక డిపో మేనేజర్ ఇనయతుల్లా పేర్కొన్నారు. సోమవారం డిపో ఆవరణంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ ఏర్పాటు చేశారు. 2023 మేలో ఇచ్చిన టార్గెట్‌కంటే ఎక్కువ ఆదాయం ఆదాయం తీసుకొచ్చిన ఐదుగురు కండక్టర్లు, డీజిల్ పొదుపు సాధించిన ముగ్గురు డ్రైవర్లకు నగదు పురస్కారాలు అందజేసి శాలువలు, పూలమాలతో సత్కరించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు సంక్షేమం కోసం, సంస్థను లాభాల బాటలో పయనింపజేసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పనిచేసి ఆదాయం పెంచాలన్నారు. ప్రతిభ కనబరిచిన వారిలో నాగార్జున, అమీనా, జనార్దన్, సీఎస్ఎన్ రావ్, నజీర్, శ్రీనివాసులు, నరశింహుడు, సిద్దయ్య ఉన్నారు. కార్యక్రమంలో ఎస్టీఐ పెద్దన్న, ఏఎమ్ఎఫ్ ఎస్‌బినాయక్, క్లర్క్ శోభారాణి, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

### పేకాట స్థావరంపై దాడులు

కదిరి అర్బన్: చలమకుంట్లపల్లి అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. ఐదుగురిని అరెస్ట్ చేశారు. రూ. 60 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ సూర్యనారాయణ తెలిపారు.

### గ్రామైక్య సంఘానికి స్థలం

ఓడీ చెరువు: మండలంలోని మహమ్మదాబాద్ క్రాసింగ్ గ్రామైక్య సంఘానికి 5 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని తహసీల్దార్ శ్రీధర్ మంజూరు చేశారు. సున్నంపల్లి పొలం సర్వే నంబర్ 70 అంగన్‌వాడీ భవనం సమీపంలో స్థలం కేటాయించి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు మంగమ్మకు పట్టా అందజేశారు.

### బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

కనగానపల్లి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దంపతులు ఓబుళపతి, సరోజమ్మ కుటుంబానికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. రాప్తాడు సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వలంటీర్ సరోజమ్మ, అతని భర్త ఓబుళపతి మృతి చెందిన విషయం తెలిసిందే. అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను సోమవారం వారి స్వగ్రామం మామిళ్లపల్లికి తీసుకెళ్లారు.

### కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న నాయకులు

ధర్మవరం: నిబంధనలను పాటించని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రాయల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి అల్లాడి ప్రవీణ్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. పాఠశాల పేరుతో పుస్తకాలను ముద్రించి విక్రయించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

### రూ. 1.25 కోట్లతో ఆలయ పునర్ నిర్మాణం



ఎమ్మెల్యే సిద్దారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: మండల పరిధిలోని యర్రదొడ్డి గంగమ్మ ఆలయాన్ని రూ. 1.25 కోట్లతో పునర్‌నిర్మాణం చేపడుతున్నట్లు ఆలయ ఈఓ రామాంజినేయులు సోమవారం తెలిపారు. కామన్‌గుడ్‌ఫండ్ (సీజీఎఫ్) కింద రూ. కోటి మంజూరు కాగా, కాంట్రిబ్యూషన్ కింద దేవస్థానం నిధులు రూ. 25 లక్షలు కేటాయించామన్నారు. ఆ మేరకు పనులు చేపట్టేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డిని ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ప్రకాష్ తదితరులు సన్మానించారు.

### అలరించిన పౌరాణిక నాటక ప్రదర్శన



ఎంపీ గోరంట్ల మాధవ్‌ను సత్కరిస్తున్న నాయకులు, గ్రామస్తులు

రామగిరి: పేరూరులో సోమవారం రాత్రి ఆణిముత్యాలు పౌరాణిక నాటికను ప్రదర్శించారు. నాటక ప్రదర్శన ప్రారంభోత్సవానికి ఎంపీ గోరంట్లమాధవ్ హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ నాటికలు, కళలు కనుమరుగు కాకుండా గ్రామాల్లో ప్రదర్శించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ క త్రైన్న, జెడ్పీటీసీలు నాగార్జున, మారుతీప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్, ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాలప్ప, సర్పంచ్ రాజేష్, నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, కేసీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### 'స్పందన'లో 8 అర్జీలు

బత్తలపల్లి: 'స్పందన' కార్యక్రమంలో అందే అర్జీలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరిస్తామని తహసీల్దార్ యుగేశ్వరిదేవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన 'స్పందన'లో 8 అర్జీలు అందినట్లు ఆమె తెలిపారు.